ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.30.12.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ పర్యాటక రంగం దేశానికే దిక్సూచిగా మాజరాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

2. రాష్ట్రంలో 2 లక్షల టన్నులకు పైగా యూరియా నిల్వలున్నాయని వ్యవసాయ శాఖ తెలిపింది.

3. రాష్ట్రంలో ఈ ఏడాది క్రైమ్ రేటు 2.33 శాతం తగ్గిందని పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి చెప్పారు.

4. వచ్చే రెండు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడా కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

----------------------------------

**మంత్రి జూపల్లి దిశానిర్దేశం**

తెలంగాణ పర్యాటక రంగం దేశానికే దిక్సూచిగా మారాలని, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు తీసుకురావాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈరోజు తారామతి బరాదరిలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టూరిజం అండ్ ఇట్స్ విజన్ 2026' మేధోమథన సదస్సుకు మంత్రి హాజరై, 'టేబుల్ క్యాలెండర్' ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి

మాట్లాడుతూ.. మనకు ప్రకృతి ప్రసాదించిన వనరులు, వారసత్వ సంపద పుష్కలంగా ఉన్నాయని, వాటికి మెరుగులు దిద్ది, సరైన పద్ధతిలో ప్రపంచానికి పరిచయం చేస్తే చాలన్నారు.

**డెస్క్**

----------------------------

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

అక్రిడిటేషన్ కార్డులకు, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డులకు వర్తించే ప్రయోజనాలన్ని మీడియా కార్డులకు కూడా వర్తిస్తాయని ఈ విషయంలో డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలకు గురికావద్దని జీవో 252లో మార్పులు చేసి లిఖితపూర్వకంగా స్పష్టత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు సచివాలయంలో తనను కలిసిన డెస్క్ జర్నలిస్టులతో మంత్రి వివిధ అంశాలపై చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే రాష్ట్రంలోని జర్నలిస్ట్ సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

**డెస్క్**

--------------------------------

**మంత్రి సీతక్క**

మేడారం జాతర నేపథ్యంలో ములుగు జిల్లా కాల్వపల్లి నుండి ఊరట్టం వరకు జరుగుతున్న రహదారి, కల్వర్టు నిర్మాణ పనులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క , కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి పరిశీలించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**పీటీసీ - ములుగు**

---------------------------

**ఉద్యోగాల భర్తీ**

రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల మొదటి ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను విడుదల చేసింది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అందరి వివరాలను ఈ రోజు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. బోర్డు వెబ్‌సైట్‌లో వీటిని అందుబాటులో ఉంచామని, అభ్యంతరాలు ఉంటే జనవరి 5వ తేదీలోగా నమోదు చేయాలని సూచించింది.

**జీఎస్**

--------------------------------------

**డీజీపీ శివధర్ రెడ్డి**

దేశంలోనే తెలంగాణ పోలీసింగ్ లో మొదటి స్థానంలో ఉందని పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి చెప్పారు. ఈ ఏడాది క్రైమ్ రేట్ 2.33 శాతం తగ్గిందని అన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ వార్షిక నివేదిక-2025ను పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి ఈరోజు విడుదల చేశారు.

**పీటీసీ - హైదరాబాద్**

----------------------------

**పునర్విభజన**

రాజధాని నగరం హైదరాబాద్ లో ఉన్న మూడు పోలీస్ కమిషనరేట్‌లను నాలుగు కమిషనరేట్‌లుగా పునర్ వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ పేరుతో కమిషనరేట్లను ఏర్పాటు చేసింది. ఇప్పటిదాకా ఉన్న రాచకొండ కమిషనరేట్ ను మల్కాజిగిరి కమిషనరేట్ గా మార్చారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి-భువనగిరి ప్రాంతాన్ని ప్రత్యేక పోలీస్ యూనిట్‌గా ఏర్పాటు చేసి జిల్లాకు ప్రత్యేకంగా ఎస్పీని నియమించారు.

**డెస్క్**

-------------------------

**కమిషనర్లు**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో నాలుగు కమిషనరేట్లకు పోలీసు అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మల్కాజిగిరి సీపీగా అవినాశ్ మహంతి, ఫ్యూచర్ సిటీ సీపీగా సుధీర్‌బాబు, సైబరాబాద్ సీపీగా రమేశ్‌రెడ్డి, యాదాద్రి ఎస్పీగా అక్షాంశ్ యాదవ్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిన్న రాత్రి ఉత్తర్వులు జారీచేసింది.

**డెస్క్**

----------------------------

**చెక్ పవర్**

పంచాయతీ నిధులకు సంబంధించిన అన్ని చెక్కులపై సర్పంచి, ఉప సర్పంచి సంతకం చేసిన తర్వాతే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**డెస్క్**

----------------------------------

**VB G Ram G పథకం**

వికసిత్ భారత్- జీ రామ్ జీ చట్టాన్ని కామారెడ్డి జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారు. ఉత్నూర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ నెల్లి నర్సింలు ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ నెల్లి నర్సింలు**

**PTC - కామారెడ్డి**

-------------------------------

**Year Ender- Culture:**

ఈ ఏడాది కాలం దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక అధ్యాయంగా నిలిచింది. పాలనా విధానాలు ప్రగతిగా, .... సంకల్పం ప్రభావంగా మారిన కాలం ఇది. 'సంస్కరణల సంవత్సరం' -2025 సిరీస్ లో సాంస్కృతిక రంగంలో దేశం సాధించిన ప్రగతిని ఈ రోజు అందిస్తున్నాము.

**Voicecast:**
ఈ ఏడాది సాంస్కృతిక పునరుజ్జీవనం జాతీయ ప్రధాన స్రవంతిలోకి నిర్ణయాత్మకంగా అడుగుపెట్టింది. అయోధ్యలో శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో ఈ సంవత్సరం దేశ ఆధ్యాత్మిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. నవంబర్‌లో ఒక చారిత్రాత్మక క్షణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలయంపై ధర్మధ్వజాన్ని ఆవిష్కరించారు. దీపావళి పండుగను యునెస్కో Intangible Cultural Heritage of Humanity జాబితాలో చేర్చినందుకు కూడా ఈ సంవత్సరం గుర్తుండిపోతుంది. అలాగే, Maratha Military Landscapes కు కూడా యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు లభించటంతో ప్రపంచ వారసత్వ శక్తిగా దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. జాతీయ గీతం వందేమాతరం 150వ వార్షికోత్సవం ఘనంగా ప్రారంభం అయింది. కోటి అరపై లక్షల మంది పైగా పౌరులు తమ గానంతో స్వాతంత్ర్య ఉద్యమ చారిత్రక చిహ్నాన్ని దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మార్చారు.

**(బైట్ - నరేంద్ర మోదీ)**

ఇక ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభంలో 66 కోట్లకు పైగా యాత్రికులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ ఏడాది దేశం సాంస్కృతిక ప్రపంచ శక్తిగా సగర్వంగా నిలిచింది.

**MSL**

---------------------------

**తుమ్మల**

రాష్ట్రానికి అవసరమైన మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా సమాయానుకూలంగా అందుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ తెలియజేసింది. ప్రస్తుత యాసంగి సీజన్ లో ఇంతవరకు రైతులు 3.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని, జిల్లాల్లో 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**ఎంఎస్ఎల్**

------------------------------

**సెక్యూరిటీ**

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ముగిసే వరకు నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలియజేశారు. అసెంబ్లీ నుంచి నాలుగు కిలోమీటర్ల పరిధిలో ెలాంటి సమావేశాలు, ధర్నాలు, ప్రదర్శనలు, ఊరేగింపులు లేదా ప్రజల సమూహాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.

**జీఎస్**

--------------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోంది. వచ్చే రెండు రోజుల్లో అక్కడక్కడా కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదుతున్నాయి.

**పీఎస్, పీటీసీ సిరిసిల్ల, ఆసిఫాబాద్**

-------------------------

**నూతన సంవత్సర వేడుకలు**

నూతన సంవత్సర వేడుకల కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా పేర్కొన్నారు. ఈ రోజు ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ....

**బైట్ స్నేహ మెహ్రా**

**పీటీసీ - వికారాబాద్**

--------------------------

**నూతన సంవత్సర వేడుకలు**

రేపు రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి హెచ్చరించారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ...

**డీఎస్పీ నాగేంద్ర చారి**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------

**యూఎస్ హిందీ**

ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తన 2026 నూతన సంవత్సర సందేశాన్ని మొట్టమొదటి సారి హిందీ భాషలో విడుదల చేశారు. ఇది ఐక్యరాజ్యసమితిలో భాష పరిధిని విస్తరించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది.

**ఎస్ఎస్డీ**

-----------------------------------